# మిగిలిన కథ

## లూకా 15:25-32, పరిశీలన

"మిగిలిన కథ" చెప్పడంలో రేడియో కామెంటేటర్ అయిన పాల్ హార్వే పేరుగాంచినవాడు. ప్రభువైన యేసు తప్పిపోయిన గొర్రె, పోయిన నాణ్యము, తప్పిపోయిన కుమారుడును గూర్చి చెప్పిన తరువాత, యింటనే నిలిచియున్న అన్నగారిని గూర్చి "మిగిలిన కథ" చెప్పారు (లూకా 15:25-32). హార్వే యొక్క మిగిలిన కథ ఊరడించునదిగా ఉంటుందిగాని, తప్పిపోయిన కుమారుని కథలో మిగిలిన భాగం మనోవ్యాకులత కలిగిస్తుంది. పాపుల స్నేహితుడుగా ఉన్న ప్రభువును విమర్శించిన పరిసయ్యులను నేరస్థులుగా ప్రదర్శించడానికి క్రీస్తు వారు ఈ మాటలు పలికారు (లూకా 15:1-3).

లూకా 15లోని మిగిలిన కథ నన్ను పిరికివానిగా చేస్తుంది ఎందుకంటె యిద్దరు సహోదరులమైన మాలో నేను పెద్దవాడను. పాత నిబంధన క్రింద పెద్ద కుమారుడు చిన్నవానికంటె రెండంతలు స్వాస్థ్య భాగం పొందుతాడు (ద్వితీయో. 21:17). అది తప్ప, పెద్దవాడై జన్మించడంలో పెద్దమేలేం లేదు. పెద్దవాని యొద్దనుండి తరచుగా ఎక్కువ ఎదురుచూడబడుతుంది. ఆలాటి ఎదురుచూపుల మేరకు జీవించడం బహు కష్టమౌతుండేది.[1] యథార్థంగా చెప్పాలంటే, బైబిలులో ఉన్న పెద్దవారెవరూ - అంత శ్రేష్ఠమైన వారుగా కన్పించలేదు:[2] అన్నయైన కయీను తమ్ముడైన హేబెలును చంపెను (ఆది. 4). పెద్ద కుమారుడైన ఏశావుకు విలువల వెల తెలియదు (ఆది. 25:29-34). దావీదు పెద్ద అన్నయ్య అతనికి కష్టం కలిగేలా చేశాడు (1 సమూ. 17:28).

ఎక్కువ ముఖ్యమైనదేమంటే, లూకా 15లోని "కథ" నన్ను పిరికివానిగా చేస్తుంది. ఎందుకంటె, ప్రభువువారి చిత్రంలోని అన్నలో నన్నునేను చూచుకొంటాను. 25నుండి 30 వచనాలవరకు నన్ను తీవ్రంగా స్వపరీక్ష చేసికొనేలా బలవంతం చేస్తాయి. నీకు కూడ అవి ఆలాగే చేస్తాయేమో!

### ఆవరణ దాటకుండగనే "వెళ్లిపోయే" అవకాశముంది (25-30 వచనాలు)

పెద్ద కుమారునికి కొన్ని మంచి లక్షణాలే ఉన్నాయి: అతడు తిరుగబడినవాడు కాదు: అతడు యింటినుండి దూరంగా తొలిగిపోలేదు. రాత్రుల్లో తానెక్కడున్నాడో వాని తల్లిదండ్రులు ఆందోళన పడనవసరం లేదు. అతడు సోమరి కాదు: సంవత్సరాలతరబడి అతడు తన తండ్రికి సేవ చేశాడు (29 వ.), తన తమ్ముడు యింటికి తిరిగి వచ్చే సరికి అతడు పొలంలో ఉన్నాడు (25 వ.; ఆది. 3:19 చూడు). అతడు నైతికత లేనివాడు

కాదు. అతడు శరీర సంబంధమైన పాపానికి వ్యతిరేకి కావచ్చు (30 వ.), గనుక స్వచ్ఛమైన నైతిక జీవితాన్ని అతడు జీవించి కూడ ఉండవచ్చు. అయినా. తన యింటిని దాటిపోకుండగనే, పాపమనే దూర దేశానికి అతడు వెళ్లి యున్నాడు.[3]

(1) అతడు స్వనీతి పరుడు: "నీ ఆజ్ఞను నేనెన్నడును మీరలేదే" (29 వ.). ఇతరులు చేసిన పాపాలు మనం చేయనందువలన వారికంటె శ్రేష్ఠులమని మనం కొన్ని సార్లు ఆలోచిస్తూ ఉంటాం. శరీరయిచ్ఛకు సంబంధించిన పాపం ఎలాగో హృదయసంబంధమైన పాపాలు కూడా అంతే శీఘ్రముగా ఆత్మను నాశనం చేస్తాయి.

(2) అతడు తీర్పరిగా కనుపరచుకున్నాడు: "నీ ఆస్తిని వేశ్యలతో తినివేసిన ఈ నీ కుమారుడు" అని అతడంటాడు (30 వ.). నేరారోపణ నిజమే కావచ్చు; అది కాకపోవచ్చు కూడ. మనకు ఆ అవకాశముంటే ఏ దోషములు చేస్తామో యితరులు అదే దోషాలు చేస్తారని కొన్ని సార్లు మనం ఊహిస్తాము.

(3) అతడు క్షమించే మనస్సులేనట్టు కనబడ్డాడు (28–30 వచనాలు).

(4) తన స్వార్థాన్ని లేక అహమును కేంద్రంగా చేసికొని, యితరుల యెడల అక్కర లేనివారముగా ఉంటాం (29, 30 వచనాలు). పరిసయ్యులవలె నశించినవారి పట్ల అతడు అక్కర లేని వాడైయున్నాడు.

(5) అతడు కోపముగానున్నాడు[4] (28 వ.).

(6) అతడు తన తండ్రితో దురుసుగా మాట్లాడి, అతడు పక్షిపాతియన్నట్టు అతని మీద నిందలేస్తున్నాడు. "నీవు నాకెన్నడు ఒక మేక పిల్లనైనను ఇయ్యలేదు, ... వీని కొరకు క్రొవ్విన దూడను వధించితివని" చెప్పాడు (29 వ.).

(7) అతడు కృతజ్ఞతలేనివాడు, ఫిర్యాదు చేయువాడు (29, 30 వచనాలు). తనకు కలిగియున్న దానిని అతడు అభినందించలేదు.

(8) అతడు కఠినంగా ఉన్నాడు. తన సహోదరుని అతడు తన సహోదరునిగా గుర్తించలేదు. "ఈ నీ కుమారుడు" [30 వ.]. తన సహోదరుడు యింటనుండి వెళ్లినప్పుడు "చెడ్డవాని పీడ వదలిపోయిందని" అతడు అనుకొనియుండవచ్చు.[5]

(9) అతడు అసూయపరుడు.

(10) అతడు సంతోషాన్ని హతమార్చువాడు. అతని తండ్రి సంతోషాన్ని దుఃఖంగా మార్చాలని తాను కోరియుండవచ్చు (సామెతలు 17:22ను చూడు).

(11) అతడు తంటాలు పెట్టేవాడు. ఇంటివారు ఆనందించే పొందికను అతడు పాడు చేశాడు.

(12) అతడు ప్రతిదీ కీడు కలుగుననుకొనేవాడు. అతని ఆలోచనలన్నీ వ్యతిరేకంగానే ఉంటాయి.

పెద్ద కుమారుని స్వభావం విరుద్ధమైనది. చెడ్డ స్వభావం న్యాయాన్ని త్రిప్పివేయవచ్చు. తన సహోదరుడు తిరిగి రావడానికి అతని రియాక్షన్ యిలా అడిగేలా చేస్తుంది: "అతడు యింటివద్ద ఎందుకున్నాడు? అతడు ఎందుకు నమ్మకంగా ఉన్నాడు?" కేవలం ప్రతిఫలం కొరకే అన్నట్టుంది. మంచి చేయాలనే అతని ఉద్దేశం తప్పుడుదైయున్నట్టు గోచరిస్తుంది.

అతని తమ్ముడు తిరిగి వచ్చేవరకు అతని స్వభావమెటువంటిదో తెలియరాలేదు.

కొన్ని పరిస్థితులు తటస్థించినప్పుడు మనలోని భయంకరమైన విషయాలు బైటికొస్తాయి. అప్పుడు మనం సిగ్గుపడతాం.

## నీ అహంభావాన్ని వదులుకోకుండ "తిరిగివచ్చే" అవకాశమే ఉండదు (31, 32 వచనాలు)

తప్పిపోయి తిరిగివచ్చిన కుమారుని మీద తండ్రి అత్యంత కనికరముగలవాడై యున్నాడు; యిప్పుడు తన పెద్ద కుమారుని మీద కనికరము చూపుతున్నాడు. నేను కఠినంగా ఉండియుండవచ్చు: "కృతజ్ఞతలేనివాడా! ఈ పిల్ల చేష్టలు మానివేయి! బయట కాళ్ళు నిలుపుకొనడం మాని లోపలికిరా!" అనకుండ, తండ్రి వానితో దయగా మాట్లాడాడు. తాను మరియొక కుమారుని పోగొట్టు కొనడానికి సిద్ధపడలేదు. తండ్రి మాటలు క్లుప్తంగా ఉన్నాయి, కాని పెద్ద కుమారుని స్వభావం కలిగియున్నవారు అవసరమైన మార్పులు చేసికొనక తప్పదు:[6]

(1) నీ దీవెనలను లెక్కించుకో (31 వ.): దేవుని ప్రసన్నత ("నీవెల్లప్పుడు నాతో కూడనున్నావు"). దేవుని నుండి అనేక బహుమానాలు అందుకున్నావు ("నావన్నియు నీవి").

(2) బాంధవ్యానికి ఒప్పుకో[7] (32 వ.); "ఈ నీ కుమారుడు" [30 వ.] అనేదానికి బదులు "ఈ నీ సహోదరుడు" [32 వ.] అను).

(3) దయను కలిగియుండ నలవరచుకో. "మనము సంతోషపడి ఆనందించుట యుక్తమే"యని తండ్రి అంటున్నాడు (32ఎ వ.). "అది అవసరం" అని ఆది భాష అంటుంది.

పెద్ద కుమారునికి సరియైన స్వభావమే ఉండియుంటే, అతడు బల్లయొద్ద కూర్చుండి. జరుగుతున్న కార్యక్రమాలను అనుభవించుచూ భోజనం చేస్తు ఉండేవాడే. దానికి బదులు అతడు చీకటిలో మనస్సున కోపముగలవాడై తిరుగులాడుతున్నాడు. అతనికి ఆత్మ "ఫలము" లేకుండా పోయింది (గలతీ. 5:22, 23). మన హృదయములో ఆ ఫలము కలిగియుంటే బాంధవ్య సమస్యలు తీరిపోతాయి.

## ముగింపు

పెద్ద కుమారునికి ఏమయ్యింది? అతడు తన తండ్రి మాట విని లోనికి వచ్చి జరుగుతున్న ఆనందంలో పాలుపొందాడా? అలా జరిగినట్టు ప్రభువు తెలుపలేదు. ఆత్మసంబంధంగా నీవు ఈలాటి "అన్నవైయుంటే," మారడం కష్టతరమౌతుంది. ప్రభువు యొక్క ఉద్దేశం పరిసయ్యుల స్వభావాన్ని కనుపరచడం; పరిసయ్యులలో అనేకులు మార్పు చెందలేదు. ఏదియెలాగున్నా, వారిలో కొద్దిమంది మాత్రమే మార్చుకున్నారు (అపొ. 15:5; 23:6; 26:5; ఫిలిప్పీ 3:5) – కనుక నిరీక్షణ ఉంది!

## నోట్సు

దీన్ని నీవు పూర్తి ప్రసంగంగా మార్చవచ్చు. "పెద్దకుమారుడు" అని పేరుపెట్టవచ్చు "ఇంటనున్న కుమారుడు" వగైరా పేర్లు పెట్టవచ్చు. "దూర దేశమున తప్పిపోయిన వాడు", "ఇంట నుండి తప్పిపోయినవాడు" అంటూ రెండు ప్రసంగాలు చేయవచ్చు.

---

సూచనలు

[1]జన్మ క్రమం పిల్లల వ్యక్తిత్వం పై కొంత ప్రభావం చూపుతుంది అని సమాజ శాస్త్ర వేతలు అంటారు. [2]ప్రభువుకు తక్కిన పెద్దకుమారులకు పోలికను వెతుకుట పిచ్చితనం. [3]శ్రోతలకు కావలసినట్టు పాయింట్సు మార్పు చేయి – తగిన లేఖన భాగాలను చూపు. [4]కోపం యొక్క మూలాన్ని పరిశీలించాలి. అనేకమైన అపరాధాలు కోపపడువారివలన సంభవిస్తాయి అని అంటారు. [5]నీవు ఉన్న ప్రాంతంలోని వాడుక మాటలను ఉపయోగించు. [6]31, 32 వచనాలను ఆలోచించుటకు కొన్ని సలహాలివి. లేఖనాలకు అనుగుణంగా మీ ఆలోచనలను వికసింపజేసుకొనుడి. [7]మనం పాపులందరికి సంబంధించినవారం: క్రీస్తు ద్వార దేవుని అవిశ్వాసుల పిల్లలకు సంబంధించినవారం, ఆదాము ద్వార అన్య పాపులకు సంబంధించినవారం. మనకందరికి అదే తండ్రి ఉన్నాడు.